- ఫేక్ సర్టిఫికేట్ల కేసు.. 9 మంది ఉద్యోగం ఊస్ట్
- రెండేండ్లకే హిమాచల్ ప్రదేశ్ దివాలా!
- ఒక ఎన్నికకు 100 కోట్ల ఫీజు: ప్రశాంత్‌కిశోర్
- ఎన్‌కౌంటర్లలో ముగ్గురు ఉగ్రవాదుల హతం
- ఇజ్రాయెల్ దాడుల్లో 77 మంది మృతి

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 3.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 128 ‖ వెల (Price) రూ.8.00

విదియ

ఆదివారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 5-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 10-06 వరకు. నక్షత్రం: అనురాధ పూర్తి. వర్జ్యం: ఉదయం 10-20 నుంచి పగలు 12-04 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-16 నుంచి సాయంత్రం 5-42 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-11 నుంచి సాయంత్రం 4-56 వరకు. అమృతకాలం: రాత్రి 8-45 నుంచి రాత్రి 10-29 వరకు. యమ ద్వితీయ.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




దేశానికి ఓ నమూనా ఆర్థికవృద్ధిలో అగ్రప్రధాన

# కేసీఆర్ తెలంగాణ.. ప్రగతి చిరునామా

## పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రెట్టింపును దాటిన తలసరి ఆదాయం

కేసీఆర్ పాలన రాష్ట్రాలకు ఓ ఆర్థిక పాఠం

- సగటున 8 శాతానికి పైగా వార్షిక వృద్ధిరేటు
- జాతీయ తలసరి ఆదాయం 2.12 లక్షలు
- తెలంగాణ తలసరి ఆదాయం 3.47 లక్షలు
- 2014-15లో రూ. 1,24,104 నుంచి 2023-24లో రూ. 3,47,299కి వృద్ధి
- మళ్లీ గెలిచి ఉంటే కొత్త శిఖరాలకు రాష్ట్రం
- ఆర్థిక నిపుణుడు ముత్తుకృష్ణన్ ప్రశంస

"ఏ ప్రమాణం ప్రకారమైనా తెలంగాణది అద్భుతమైన విజయం. మూడోసారి కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఉంటే తెలంగాణను మరింత ఉన్నతస్థానాలకు తీసుకెళ్లేవారు. పదేండ్ల తెలంగాణను, ముఖ్యంగా హైదరాబాద్‌ను ఆర్థిక వృద్ధికి ఓ కేస్ స్టడీగా తీసుకోవాలి."
-ఫైనాన్స్ ప్లానర్ డీ ముత్తుకృష్ణన్



హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ పదేండ్ల పాలనపై, తెలంగాణ సాధించిన విజయాలపై ఇంకా ప్రశంసల వర్షం కురుస్తూనే ఉన్నది. పదేండ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన వృద్ధిని సాధించిందని వివిధ రంగాల నిపుణులు తరుచూ ప్రస్తావిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా పదేండ్ల ఆర్థిక వృద్ధిని ఆర్థిక నిపుణులు కొనియాడుతున్నారు. తాజాగా, ప్రముఖ ఆర్థికవేత్త, ఫైనాన్స్ ప్లానర్ డీ ముత్తుకృష్ణన్ సైతం తెలంగాణ ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించారు. 'కేసీఆర్ పదేండ్ల పాలనలో › 2వ పేజీలో

# పోలీసులా.. కీలుబొమ్మలా?

## బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్‌లో ఒత్తిళ్లకు లొంగి కుప్పిగంతులు

## అక్రమార్కులను వదిలి.. బయటపెట్టిన 'నమస్తే తెలంగాణ'పై కేసు



- కొండను తవ్వి చివరకు ఎలుకనూ వదిలేసిన పోలీసులు
- ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో రెండ్రోజుల్లో హైడ్రామాకు ముగింపు
- అక్రమాలను ప్రశ్నిస్తే కేసులేనంటూ మీడియాకు హెచ్చరికలు
- ప్రవీణ్‌రెడ్డిని కాపాడేందుకు రంగంలోకి దిగిన అదృశ్య శక్తులు
- తొలుత ప్రవీణ్‌రెడ్డి పేరుతో పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు
- ఎఫ్‌ఐఆర్ చేయకుండా పైఆదేశాల కోసం ఎదురుచూపులు
- రైతులను రెచ్చగొట్టి 'నమస్తే'పై ఫిర్యాదు చేయించిన ప్రవీణ్‌రెడ్డి
- రెండు ఎఫ్‌ఐఆర్‌లను గోప్యంగా ఉంచిన మీర్‌పేట్ పోలీసులు
- పత్రికపై మాత్రం కేసు నమోదు.. అనుకూల మీడియాకు లీకు
- తహసీల్దార్‌పై ఒత్తిడి.. ప్రవీణ్‌రెడ్డి పేరు లేకుండా మరో ఫిర్యాదు
- దాని ఆధారంగానే గుర్తు తెలియని వ్యక్తులంటూ కేసు నమోదు

(స్పెషల్ టాస్క్‌బ్యూరో)

అన్ని రకాల సౌకర్యాలు ఉన్న ఒక ఇంటిని ఒక వ్యక్తి అద్దెకు ఇచ్చాడు. ఒకరోజు ఓ వ్యక్తి వచ్చి అద్దెకు ఉన్న ఇంటిని తన పేరిట రాయాలని అద్దెకు ఉన్న వ్యక్తితో ఒప్పందం చేసుకుంటాడు. ఈ విషయం తెలిసిన పక్కింటి వ్యక్తి బాధ్యతగా అసలు విషయాన్ని బయటకి చెబుతాడు. ఆధారాలతో సహా అద్దెకు ఉన్న వ్యక్తి-మరో వ్యక్తితో చేసుకున్న అక్రమ ఒప్పందాన్ని బయటపెడతాడు. దీంతో విషయం తెలుసుకున్న అసలు యజమాని పక్క ఇంటి వ్యక్తి ఇచ్చిన ఆధారాలతో అక్రమమైన ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కానీ అద్దెకు ఉన్న వ్యక్తి మాత్రం.. పక్కింటి వ్యక్తి బయట పెట్టడం వల్ల తన ప్రయోజనాలకు విఘాతం కలిగిందని తిరిగి పక్కింటి వ్యక్తిపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు.ఆ ఒప్పందం చేసుకున్న వ్యక్తి ఎవరు? ఆ ఒప్పందానికి చట్టబద్ధత ఉందా? లేదా? అని కదా విచారణ చేయాల్సింది. కానీ ఘనత వహించిన పోలీసులు రెండ్రోజుల్లో ఏకబిగిన విచారణ చేశారు. కానీ ఒప్పందం చేసుకున్న వారిని › 2వ పేజీలో

### బిగ్ బాంబ్ ప్రకంపనలు




- దీపావళికి ఆటంబాంబులా పేలిన 'నమస్తే తెలంగాణ' కథనం
- రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైన 'బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్' › 2
- కుటుంబం అవినీతిపై తలపట్టుకున్న కాంగ్రెస్ నేతలు
- ఆంగ్లంలోకి తర్జుమా చేసి అధిష్ఠానానికి ఫిర్యాదు
- క్లిప్పింగులను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నేతలు



• ధాన్యం.. రైతు దైన్యం

వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారులో తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

# సర్కారు వర్సెస్ మిల్లర్లు నిలిచిన కొనుగోళ్లు

- బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాల్సిందేనంటున్న ప్రభుత్వం
- రైస్‌మిల్లర్ల ససేమిరా.. వడ్లు దించుకోకుండా నిరసన
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం నిల్వలు
- గందరగోళంలో రైతులు.. వర్షాలతో తీవ్రంగా నష్టం

హైదరాబాద్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ): సర్కారు, రైస్‌మిల్లర్ల మధ్య పంచాయితీ, పంతంతో రైతులు బలవుతున్నారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం తెచ్చిన పాలసీ జీవో 27ను రైస్‌మిల్లర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందులోని పలు నిబంధనలు మార్చేవరకు ధాన్యం దించుకోబోమని తెగేసి చెప్తున్నారు. అదే సమయంలో ప్రభుత్వం కూడా మిల్లర్ల విషయంలో మొండిగా వ్యవహరిస్తున్నది. ఇద్దరి మధ్య పంచాయితీతో ధాన్యం కొనుగోలులో కీలకమైన మిల్లర్లతో ఒప్పందం ప్రక్రియ మొత్తంగా నిలిచిపోయింది. ఈ విధంగా ఇటు ప్రభుత్వం, అటు మిల్లర్ల పంతంతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన › 11వ పేజీలో

# దళిత తహసీల్దార్‌పై కాంగ్రెస్ నేత దాడి

- మల్టిపుల్ వర్కర్‌ను మార్చాలంటూ తీవ్ర ఒత్తిడి
- గ్రామసభలో నిర్ణయం తీసుకుంటామన్న అధికారి
- దుర్భాషలాడుతూ అధికారిపైకి బాటిల్ విసిరిన నేత
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఇటిక్యాల పోలీసులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు.. ఆరుగురిపై అట్రాసిటీ కేసు



కాంగ్రెస్ నేత ప్రభాకర్‌రెడ్డి

గద్వాల/ఇటిక్యాల, నవంబర్ 2: అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు అరాచకాలకు తెగబడుతున్నారు. ప్రజలకు సేవ చేసే అధికారులపైనా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. తాజాగా.. స్థానిక కాంగ్రెస్ నాయకుడు మండలంలో మల్టిపుల్ వర్కర్‌ను మార్చాలంటూ తహసీల్దార్‌పై తీవ్రంగా ఒత్తిడి చేయడమే కాకుండా.. దుర్భాషలాడుతూ ఆయనపైకి › 11వ పేజీలో




శనివారం ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తున్న హోంగార్డుల కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## హోంగార్డ్ కుటుంబాల మెరుపు ధర్నా

- తమకు న్యాయం చేయాలని ఆందోళన.. పలువురి అరెస్ట్
- 'చలో హైదరాబాద్'కు వెళ్లకుండా హోంగార్డులపై ఆంక్షలు
- తమ డిమాండ్లపై జిల్లాల్లో ఎస్పీలు, సీపీలకు వినతులు
- రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలు: హరీశ్‌రావు › 8

## రాష్ట్ర ఓటర్లు 3.34 కోట్లు

కొత్తగా 8,02,805 మంది › 3





# అప్పు చేయాల్సిందే..!

## పునాదులయ్యాకే తొలి సాయం.. ఇందిరమ్మ ఇండ్లకు మెలిక

- నిరుపేదలనే ఎంపిక చేస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- లబ్ధిదారు సొంతంగా పునాదులు నిర్మించుకోవాలట
- తర్వాతే తొలి విడత సాయం అందించేలా నిబంధన
- భూమి చదును, పునాదులదాకా కనీసం లక్ష ఖర్చు
- పేదల దగ్గర అంత డబ్బు ఎక్కడుంటుందన్న ప్రశ్న
- పూర్తి ప్రభుత్వ సొమ్ముతోనే కేసీఆర్ 'డబుల్' ఇండ్లు
- ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలింది నాలుగు నెలలే
- రూ.7 వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తారని సందేహాలు

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇంటితో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చుతామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారి నెత్తిన లక్ష అప్పు కూడా మోపేందుకు సిద్ధమైంది. ఇల్లు గడవడానికే కష్టపడే నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిలో నడవాలంటే ముందు కనీసం రూ.లక్ష అప్పు చేయాలి. అప్పు పుట్టని పేదలకు 'సొంత ఇల్లు' కలగానే మిగిలిపోనున్నది. ప్రభుత్వం చెప్తున్న మార్గదర్శకాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. 'లబ్ధిదారుల ఎంపికలో పేదరికమే ప్రాతిపదిక. మొదట నిరుపేదలను ఎంపిక › 8వ పేజీలో

PATANJALI






జాతి, తల్లి ఆవు మరియు సనాతన ధర్మ రక్షణకు పిలుపు
పతంజలి స్వదేశీ ప్రచారం ఏకైక పరిష్కారం




జాతి నిర్మాణంలో స్ఫూర్తి పతంజలిని నడిపిస్తుంది, ఇది రోజువారి జీవితంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అవసరమైన ప్రతీ వస్తువును అందిస్తుంది. అందువల్ల సాధారణ నాణ్యత మరియు నాసిరకం వస్తువులను మీ ఇంటికి తీసుకురావడం ద్వారా మిమ్మల్ని మరియు దేశాన్ని అనారోగ్యంగా మరియు నిస్సాహాయంగా మార్చాల్సిన అవసరం లేదు. **మీరు పతంజలిలో చేరండి మరియు మరో పది మందిని చేర్చండి.** ఇందులో ఇవ్వబడిన అన్ని నిజాలు మరియు వాస్తవాలను లక్షల మంది ప్రజలకు ప్రచారం చేయండి మరియు మీ యోగ ధర్మం, జాతీయ ధర్మం మరియు సనాతన ధర్మాన్ని సంరక్షించండి.

**ఉత్తమమైనవి ఎంచుకోండి** మీరు ఎందుకు విదేశీ కంపెనీలకు చెందిన ఖరీదైన మరియు చాలావరకు కెమికల్ బేస్డ్ ఉత్పత్తులను ఉపయోగిస్తారు, ఉత్తమమైన పతంజలి ఛ్యావన్‌ప్రాష్, 100 ప్యారామీటర్స్ కంటే ఎక్కువ స్వచ్ఛత కలిగిన పతంజలి తేనే, మరియు నాణ్యత ప్యారామీటర్స్‌లో 60 రకాలు కలిగిన ఉత్తమమై పతంజలి ఆవు నెయ్యి, ఆవు పాలతో చేసిన మరియు శుద్ధి చేసిన పిండి మరియు అనారోగ్య కొవ్వులు లేని పతంజలి మిల్క్ బిస్కట్స్, 100% స్వచ్ఛమైన ఆవ నూనె, అన్ని సుగంధ ద్రవ్యాలు మరియు కిచెన్ మరియు బాత్రూమ్ యొక్క అన్ని మంచి నాణ్యత గల ఐటంలు, అనగా ఉత్తమైన హెయిర్ కేర్- కేశ్ కాంతి, బెస్ట్ డెంటల్ కేర్- దంత్ కాంతి, బెస్ట్ స్కిన్ కేర్- అలోవేరా, బెస్ట్ ఫ్లోర్ క్లీనర్ గొనైల్ మొదలగునవి ఫుడ్ మరియు HPC ఉత్పత్తులు వంటి ఉత్తమమైన ఆప్షన్ ఉంది.

**జాతీయ సేవలో పతంజలి సహకారం** భారతదేశంలో దాతృత్వానికి శ్రేయస్సు అనే ప్రాథమిక సూత్రం గల ఏకైక సంస్థ పతంజలి. పతంజలి కంపెనీ యొక్క తుది లబ్ధిదారు దేశం. యోగరుషి స్వామి రాందేవ్, పూజ్య ఆచార్య బాల్‌క్రిష్ణ మరియు పతంజలిలోని వందల మంది సన్యాసులు మరియు సమర్థులైన సన్యాసులు తమ జీవితమంతా మాతృదేశానికి అంకితం చేశారు. ఇలాంటి ఉదాహారణ ఏ విదేశీ కంపెనీలో కూడా కనిపించదు. లక్షల కోట్ల రూపాయల విలువైన సామ్రాజ్యాలను నడిపిస్తున్న MNC కంపెనీలు దేశం కోసం ఏం చేస్తున్నాయో ఈ దేశ పౌరునిగా ఆలోచించండి? చాలా భారతీయ మరియు విదేశీ కంపెనీలు ఈ దేశానికి ఏం చేశాయో దేశపౌరులుగా అడగండి.



**మీరు ఏం తీసుకున్నారు మరియు మేము ఏం ఇచ్చాము** మీరు పతంజలి ఆవు నెయ్యిని కొన్నప్పుడు, మేము లక్షల ఆవులకు సేవనందించడంలో విజయం పొందాము. మీరు ఆహార ఉత్పత్తులు, ఛ్యావన్‌ప్రాశ్, తేనే మరియు దంత్‌కాంతి, కేశ్‌కాంతి, అలోవెరా జెల్ వంటి ఉత్పత్తులను కొన్నప్పుడు మేము ప్రపంచంలోనే ఉత్తమమైన గురుకులాన్ని అందించాము. వేల కోట్లరూపాయల విలువైన ప్రపంచ స్థాయి సంస్థలు అనగా పతంజలి ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయం (NAAC A+), పతంజలి గోషాల, పతంజలి రీసెర్చ్ సెంటర్ వంటి వాటిని మీ సహకారం, మద్ధతు మరియు దీవెనలతో భారతమాత ప్రజలకు సేవను అందించాము. అయినప్పటికీ యోగా, ఆయుర్వేదం మరియు సనాతన యొక్క విరోధులు పతంజలి పరువు తీసేందుకు కుట్రలు చేస్తూనే ఉన్నారు.

**100 కోట్ల భారతీయులకు విజ్ఞప్తి** యోగాను స్వీకరించండి మరియు ఇతరులు చేసేలా ప్రోత్సహించండి మరియు పతంజలి స్వదేశీ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లండి. భారతమాత మరియు మానవాళి సేవలో వందలాది కార్యక్రమాలను మేము కొనసాగిస్తాము మరియు ఒక రోజు ఖచ్చితంగా ఆర్థిక బానిసత్వం మరియు విద్య, వైద్యం, తత్వము మరియు సాంస్కృతిక అణచివేత మొదలైన బానిసత్వంను నిర్మూలించి భారతదేశాన్ని సుసంపన్న దేశంగా తీర్చిదిద్దుతాము.

**పతంజలి వ్యాపారంలో లేదు, మంచి పనులు మరియు చికిత్సను అందిస్తుంది** పతంజలి వందలాది పరిశోధన మరియు రుజు ఆధారిత ఔషధాలను చేసింది మరియు కాలేయం, కిడ్నీ, మెదడు మరియు గుండె, క్యాన్సర్‌తో పాటు బిపి, మధుమేహం, ఊబకాయం, కీళ్లనొప్పులు, ఆస్తమా మరియు వాత-పిత్త-కఫా త్రిదోషాలు మొదలగు వ్యాధుల నుండి బాధ పడుతున్న కోట్ల మంది ప్రజలకు చికిత్సను అందించింది. ఆయుర్వేద ఔషధాల పరిశోధన మరియు రుజు ఆధారిత ఔషధాల స్థితిని పతంజలి పరిశోదన పేపర్స్‌ను మొదటిసారి ప్రచురించినది. దీర్ఘకాలిక వ్యాధుల నుండి బాధ పడుతున్నవారు వ్యాధుల నుండి పూర్తి ఉపశమనం పొందుటకు ఒకసారి దగ్గరలోని పతంజలి సెంటర్‌ను సందర్శించండి. మరియు వారు తమ జీవితాన్ని పునరుజ్జీవింపజేయుటకు ఏడు రోజులు హరిద్వార్‌కు రావలెను. ఆరోగ్యంగా ఉన్నవారు కూడా యోగా, ఆయుర్వేద, పంచకర్మ, శత్‌కర్మ మరియు నేచురోపతి చికిత్సల ద్వారా దీర్ఘకాలం జీవించడానికి రావచ్చును. ఆస్తా ఛానెల్‌లో ప్రతీరోజు ఉ.5.00 గం.నుండి ఉ.7.30 మరియు రా.8.00 గం.నుండి రా.9.30 గం.వరకు మరియు ఇండియా టివిలో ఉ.8.00 గం.కు స్వామిజి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించడం ద్వారా యోగా, ఆయుర్వేద మరియు సనాతన ధర్మ విలువలు మరియు సూత్రాలను తెలుసుకోండి.

పతంజలి వెల్నెస్ మరియు యోగ్రం వద్ద చికిత్స కొరకు కాల్ చేయండి:
8954666111, 8954666222, 8954666333
(పని చేయు వేళలు: ఉ.6.00 గం.నుండి రా.10.00 గం.వరకు)




ఛత్ పూజా వరకు 20% ప్రత్యేక తగ్గింపు పొందండి